మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ఎన్నికలను సజావుగా నిర్వహిద్దాం

**అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి : నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 08 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న తెలంగాణ రాష్ట్రశాసనసభ ఎన్నికలు 2023కి సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం రాజకీయ పార్టీలతో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ సమావేశానికి కింది రాజకీయ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శాసనసభ ఎన్నికలు 2023లో ఎన్నికల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఎన్నికలయ వ్యయ రేటు చార్ట్ నవీకరించబడినదని తెలిపారు. రేట్ల చార్ట్ ప్రకారం సిద్ధం చేసిన ఎన్నికల వ్యయాన్ని తనిఖీ చేయాలన్నారు. ఒక రాజకీయ పార్టీకి చెందిన ప్రతినిధి లేదా ఏజెంట్ ఎన్నికల కంట్రోల్ రూమ్‌లో కూర్చుని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడానికి ప్రక్రియను పర్యవేక్షించడానికి అనుమతించబడతారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ జాబితాను రిటర్నింగ్ అధికారులకు అందించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 23 గంటలలోపు అనుమతుల కోసం దరఖాస్తులు దాఖలు చేయాలని, ఎంతమందిని సమీకరంచారు, ఇంటింటికి ప్రచారం చేయడం వంటి పూర్తివివరాలను గ్రామాల వారిగా తెలియజేయాలని అభ్యర్థించారు. శాంతియుతంగా వ్యవస్థీకృత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడానికి రాజకీయ పార్టీ కార్యకలాపాల కారణంగా తలెత్తే ఏవైనా సంభావ్య ఘర్షణలు లేదా అంతరాయాలను నివారించడం, పోలీసు రక్షణ ప్రణాళికను రూపొందించడం సమీకరించడం వంటివి చేయవచ్చున్నారు. ఒక మండలానికి ఒక లౌడ్‌స్పీకర్‌తో పాటు వాహన అనుమతి తీసుకుంటారు. మరొక మండలంలో కాన్వాసింగ్ చేస్తారు. అది ఎంసిసి కోడ్ ఉల్లంఘన అని తేలితే ఎఫ్ఐఆర్ బుక్ చేయబడుతుందని తెలిపారు. వాహన సవరణకు రిటర్నింగ్ అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని కార్యక్రమంలో ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, అధికారులు, పొలిటికల్ పార్టీ ప్రతినిధులు నందు నామాజీ, బిజెపి లీగల్ సెల్ శ్రీనివాసులు, బీఎస్పీ కె. సుదర్శన్‌రెడ్డి, బిఆర్ఎస్ సిహెచ్ వినయమిత్ర టిడిపి నారాయణపేట నియోజకవర్గ ఇంఛార్జి ఎండి సలీమ్, టౌన్ ప్రెసిడెంట్ ఐఎన్‌సి, ఎ. మహిపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మక్తల్, శివశంకర్ బిజెపి మక్తల్, జి. నర్సిములు కాంగ్రెస్, జె. నర్సిములు బిజెపి పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన అధికారులు, నాయకులు

# వరి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలి

**● నాగర్‌కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 08 ప్రభాతవార్త:** వర్షకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ ఐడీఓసీ ప్రజావాణి కార్యాలయంలో వర్షాకాలం ధాన్యం కొనుగోలుపై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార సంఘం, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐకేపీ, పీఎసీఎస్, వరి ధాన్యం కొనుగోలు ఇన్‌చార్జిలు రైస్‌మిల్లు అసోసియేషన్ వ్యవసాయ శాఖ అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించి దిశా, నిర్దేశం చేపట్టారు. జిల్లాలో వరి కోతలు ప్రారంభ మవుతాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని, కొను గోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఏ గ్రేడ్ రకం వరి క్వింటాల్‌కు రూ.2203లు, సాధారణ రకం ధాన్యానికి రూ.2118లుగా ధర ఖరారు చేయడమైందన్నారు. వర్షాకాలం సాగు ద్వారా జిల్లాలో 1.20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనాలు వేశారు. ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించేందుకు 216 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అవసరాన్ని బట్టి ప్రారంభించడం జరుగుతుందన్నారు. రైతు లు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామ న్నారు. ఐకేపీ ద్వారా 12 సహకార సంఘాల ద్వారా 204 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన సూచించారు. రైతులందరు ఒకేసారి కాకుండా విడతల వారిగా వరి కోత చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులకు వివరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింగ్‌రావు, వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి అధికారి చంద్రశేఖర్, సివిల్ సప్లై అధికారి స్వామి కిరణ్, డీసీఓ పత్యానాయక్, డీఎం సివిల్‌సప్లై బాలరాజు, రైస్‌మిల్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు

## సరిహద్దు చెక్ పోస్టులలో..

# ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

**● గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్**



**గద్వాల ప్రతినిధి, నవంబర్8, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా లోని అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు లలో, ఆయా పోలీసు స్టేషన్‌ల పరిధిలో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఎన్నికల కోడ్ పర్య వేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ కేటీదొడ్డి, గట్టుపోలీస్ స్టేషన్ లను, నందిన్నే, బల్గేరా చెక్ పోస్టులను సందర్శించి, సిబ్బంది విధుల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో, సిబ్బందితో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాతో పనిచేయాలని అన్నారు. సరిహద్దు పోలీసులతో సమన్వ యంతో పనిచేయాలని, ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్రచారాలు చేసే క్రమంలో పోలీస్ సిబ్బంది షాడో పార్టీగా ఉంటూ నిఘా ఉంచాలని అన్నారు. మైక్, ప్రచార అననుమతులు ఇచ్చిన టైమ్ లోనే పూర్తీ చేసుకునేటట్లు చూడాలని అన్నారు. గ్రామాలలో ఏరోజు ఏమి జరుగుతుందో ప్రతి విషయం పోలీసుల దగ్గరా ఉండాలని విషయం పోలీసులకు తెలిపి ఉండాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీల పై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీ గా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టి ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తుల పై ఎంసీసీ వాయిలేషన్ కేసులు నమోదు చేయాలని అన్నారు. సి.విజిల్ అప్‌లోని పిర్యాదులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సంభందిత అధికారులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్‌ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సరైన ఆధారాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ మొత్తం లో డబ్బులను తీసుకెళ్తే సీజ్ చేయలని, గ్రామాలలో బెల్ట్ షాపుల పై నిఘా ఉంచి లిక్కర్‌ను సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని అన్నారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లే టట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చెక్ పోస్ట్ అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, ఎప్పుడూ అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు, సిబ్బందికి ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ సి.ఐ శ్రీనివాస్, కేటీ దొడ్డి, గట్టు ఎస్సైలు వెంటకేష్, నందికర్‌లు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో వాడీ-వేడీ చర్చ

**సభలకు, సమావేశాలకు మహిళలను ఎలా తరలిస్తారు : ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్**



సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధుల మధ్య చర్చ కొనసాగుతున్న దృశ్యం

**వెల్దండ, నవంబర్08 ప్రభాతవార్త:** అధికార పార్టీ సభలు సమావేశాలకు మహిళలను ఎలా తరలిస్తారనే అంశంపై మండల సర్వసభ్య సమావేశంలో వాడివేడిగా చర్చ కొనసాగింది. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ విజయజైపాల్‌నాయక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం కొనసాగింది. సమావేశంలో కొందరు అధికారులు తమ తమ నివేధికలను చదివి వినిపించారు. ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు, సమావేశాలకు మహిళలను అధిక సంఖ్యలో అధికారులు తరలించడమేమిటని ప్రశ్నించారు. భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్లకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిర్వహించిన సభలు, సమావేశాలకు కూడా మహిళలను తరలించారని తెలిపారు. ఈ అంశంపై ఇరువురి మధ్య కొంతసేపు చర్చ జరుగగా అధికారులు కల్పించుకొని ఇద్దరికి నచ్చజెప్పి చర్చను సద్దుమణిగించారు. ఎపీఎం రాములు మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచన మేరకు అధికారులు మహిళలను సభలు, సమావేశాలకు తరలించారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, ఎంపీటీసీలు రాములు, చక్రవర్తి గౌడ్, సర్పంచ్‌లు రాంచంద్రారెడ్డి, బక్యానాయక్, కార్యాలయ సూపరింటెండెంట్ మోహన్‌లాల్, పంచాయతీ అధికారి సునిత, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తుమ్మల రేవంత్‌రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. నాగంకర్నూల్ జిల్లా కేంద్రంలోని 16వ వార్డులోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో రాజేష్‌రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో ప్రజలు విసుగు చెందారని, నియోజక వర్గంలో రోజు రోజుకు కాంగ్రెస్ పుంజుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్య కర్తకు భరోసాగా, అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా తెల్కపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన పీఎసీఎస్ డైరెక్టర్లు కొత్తపల్లి సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కేతావత్ రాజు నాయక్‌లతో పాటు రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు రాములు, అనిల్, శ్రీకాంత్, శంకర్, మహేష్, సుభాష్‌రెడ్డి, కృష్ణయ్యలు బీఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

# మార్పు కోరుకుంటున్న ప్రజలు

**◆ తెలంగాణ ప్రజల బతుకులు మారలే..
కల్వకుంట్ల కుటుంబం బాగు పడింది**
**◆ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, నవంబర్ 08, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారి రాష్ట్రం బాగు పడుతుందని ఎంతో మంది విద్యార్థులు, యువకులు అమరులై తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెడితే బడుగుల బ్రతుకులు మారలేదు కానీ కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం ఉమ్మడి వెల్దండ మండలం జూపల్లి, నెమలిగుట్టతాండ, సిలోనిబావితండా, దొంగలగట్టుతాండ, జేపల్లి, ఎర్రవల్లి, ఎర్రవల్లి తాండ, గోకారం, చంద్రాయన్‌పల్లి, పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఠాకూర్ బాలాజీసింగ్‌లకు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ హయంలోనే సీసీరోడ్లు, మసీద్, బీసీ కమ్యూనిటీ హాల్, ట్రాన్స్‌ఫార్మర్స్, ఇందిరమ్మ ఇండ్లు, చెక్ డ్యాంల వంటి అభివృద్ధి పనులను చేపట్టారని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో కొనసాగుతున్న రాజరిక పాలనలో బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు కల్వకుంట్ల కుటుంబ అనుచరులు మాత్రమే బాగుపడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అనుభవిస్తూ కోట్లు గడిస్తున్నారే తప్ప రాష్ట్రాభివృద్ధికి పాటు పడటం లేదని ఆయన విమర్శించారు. ఏ గ్రామంలో చూసిన అభివృద్ధి బీసీ బంధు, మైనార్టీ బంధు, దళితబంధు అనే పేర్లు వ్రాయడమే తప్ప ఏ ఒక్కరికి ఏ బంధు రాలేదని, రానున్న 30 రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, వెల్దండ గ్రామసర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ సాంబయ్యగౌడ్, వెంకటయ్య, శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



మహిళా ఓటర్లతో మాట్లాడుతున్న
కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీసింగ్

# పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**● కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 08 ప్రభాతవార్త :** పట్టణంలోని తిమ్మసానిపల్లి, కోయనగర్ వార్డులలో బుధవారం మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభలో పాల్గొని ప్రసంగించారు. పెద్ద ఎత్తున మహిళలు ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు మంగళహారతులతో వచ్చి తిలకం దిద్ది ఊరేగింపుగా వేదిక వరకు బాజా భజంత్రీలతో పటాకులు కాల్చారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కోరి తెచ్చుకున్న తెలంగాణ నేడు కష్టాలను, బాధలను ఇచ్చిందని, గూడు ఇస్తారని ఆశపడ్డ అమ్మలు, అక్కల ఆశలు అడియాశలు అయ్యాయని విమర్శించారు. ఉద్యమ సమయంలో నమోదు అయిన కేసులు కొట్టి వేయకుండా, అలాగే పెట్టి యువతనుఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు రాకుండా చేసింది. ఆయా కుటుంబాలను క్షోభకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు రావాలన్నా, ఉపాధి అవకాశాలు పెరగాలన్నా, పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందాలన్నా, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్‌కార్డు ఇవ్వాలి అన్న కేవలం అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేయదు, ప్రజలతో కష్టసుఖాలను పంచుకుంటుంది, యువతకు అవకాశాలు ఇస్తుంది అన్నిం టికి మించి సంక్షేమ పథకాలను మీ గడప గడపకు అందిస్తుందని ఈసారి తనకు ఓటువేసి ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి ఆరు గ్యారంటీ పథకాలను పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించాలని ప్రకటించారు. ఆ పథకాలు అమలు చేస్తాం. ప్రతి ఇంటికి అందిస్తామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్‌పి వెంకటేష్ ఉమ్మడి జిల్లా గౌడసంఘం అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళ అధ్యక్షురాలు బెక్కరి అనిత జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబా, జిల్లా ఎస్టీసెల్ ఛైర్మన్ లింగం నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. శ్రీనివాస్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలీ తదితర నాయకులు పాల్గొన్నారు.



పచారంలో మాట్లాడుతున్న యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

# సైలెంట్‌గా ఉంటా రాజకీయాలకు..

**● అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం**



మీడియాతో మాట్లాడుతున్న అబ్రహాం

**ఉండవెల్లి, నవంబరు8 ప్రభాతవార్త:** తనకు బిఫామ్ ఇవ్వకుండా అగ్రకులాల ఆధిపత్యం చేస్తూ అడ్డుపడ్డారని, కనీసం ఒక జీవో కాపీ చదవలేని స్థితిలో ఉన్న వ్యక్తికి బిఫామ్ ఇవ్వడం ఏమిటని ఎమ్మెల్యే అబ్రహాం ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో జెండా కూడా మోయని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, పార్టీ కోసం పని చేయని వ్యక్తికి ఈ రోజు బిఫామ్ ఇప్పించడంలో పెట్టిన శ్రద్ధ చాలా బాధగా ఉందని తన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత రాజకీయాలకు దూరంగా ఉంటానని తెలిపారు. తనను నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులు తమ భవిష్యత్తు కార్యాచరణను తామే నిర్ణయించుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు సైలెంట్‌గా ఉండటమే తన నిర్ణయం అన్నారు. అలంపూర్ ప్రజలకు తాను చేసిన సేవలు ఎప్పటికి గుర్తుంటాయని, అలంపూర్ ప్రజలు తనను ఎప్పుడూ మోసం చేయలేదని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీకి కష్టపడి ఇన్ని రోజులు సేవ చేసిన పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేవాలను తూచ తప్పకుండా పాటించడం జరిగింది. కానీ నాకు పార్టీ చాలా అన్యాయం చేసింది. నేను చాలా బాధతో ఉన్నాను. ప్రస్తుతం నేను రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాను. పార్టీ నన్ను కాదని ఒక అనామకుడుకు బిఫామ్ ఇచ్చింది. కేవలం ఇది చల్లా వెంకటరామిరెడ్డి ప్రభావంతో నాకు ప్రభావం చేశారు. నేను ఏ పార్టీకి వెళ్లను నేను చాలా బాధతోరాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని ఎమ్మెల్యే డా. అబ్రహాం మీడియా సమావేశంలో తెలిపారు.

# ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

**● అదనపు ఎస్పీ (డిఎఆర్) నాగేంద్రుడు**

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 8 ప్రభాతవార్త:** ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం అని అదనపు ఎస్పీ నాగేంద్రుడు తెలిపారు. బుధవారం అదనపు ఎస్పీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ నిర్వహించడం జరుగు తుందని అలాగే ప్రజలందరికి జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం జరుగుతుంది. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలక పాత్రను పోషిస్తాయని పోలింగ్ కేంద్రాలలో సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసు సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సురేష్, కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మార్పు కోసమే వస్తున్న..

● మీతోనే ఉంటా.. మీ కోసమే పనిచేస్తా
● నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



ఎన్నికల అధికారికి నామినేషన్ సమర్పిస్తున్న డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, నవంబర్08 ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంతం నుంచి మార్పు మొదలైందని, రాష్ట్రంలో కుటుంబ పాలనను అంతమొందించి అచ్చంపేటలో పాలిస్తున్న వలస వాదులను తరిమికొట్టేందుకు మార్పు తీసుకొచ్చి మీ కోసమే వస్తున్నానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మీతోనే ఉంటా... మీ కోసమే పనిచేస్తా. మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకొని అచ్చంపేట ప్రాంతాన్ని అభివృద్ధిలో అగ్రగామీగా నిలిపేందుకు మీ తోడు నీడై ఎల్లవేళలా పనిచేస్తూ మీకు అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. బుధవారం అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపిరామ్‌కు తన కార్యకర్తలతో కలిసి మొదటి నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణంలో నామినేషన్ వేసేందుకు భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తల కోలహాలం మధ్య వంశీకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికిన నాయకులు, కుటుంబ సభ్యులకు పదవులు కల్పించి తెలంగాణ రాష్ట్రాన్ని దొరల గడీల్లో బంధీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊభిలో మార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నల్లమల్ల ప్రాంతంలో జీవిస్తున్న ప్రజలకు మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేసి గద్దెనెక్కిన ఈ ప్రాంత ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధి మరిచి తన స్వంత స్వలాభాల కోసం పాటు పడుతూ అచ్చంపేటను ఆగం చేశారని, అలాంటి పాలన నుంచి అచ్చంపేట ప్రజలను విముక్తి పరిచి అచ్చంపేటను అభివృద్ధి దిశగా మార్చేందుకు మీరందరు కలిసి కట్టుగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో అచ్చంపేట నుంచే మార్పు మొదలై తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి అధికారం దిశగా అడుగులు వేసేందుకు రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకే అండగా నిలుస్తున్నారని, నల్లమల్లలోనే కాదు తెలంగాణ రాష్ట్రంలో మార్పు కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగిపోయి నానా ఇబ్బందులకు గురై ప్రతి రోజు నరకయాతన చూస్తున్నారని, నిరంకుశ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పాలనను తీసుకొచ్చి రాష్ట్ర ప్రజలను సుఖ సంతోషాలతో మెరుగుపర్చేందుకు అందరు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

**హస్తం చెంతకు కారు నాయకులు:** అచ్చంపేట నియోజకవర్గం పదర మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన 100 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సీబీఎం ట్రస్ట్ చైర్మన్, అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో వంశీకృష్ణ గెలుపు కోసం పాటు పడుతామని, నల్లమల్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# అచ్చంపేట మళ్లీ మనదే..

● హ్యాట్రిక్‌తో విజయాన్ని నమోదు చేస్తా
● కనకాల మైసమ్మ ఆశీర్వాదం....
● నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ సమర్పిస్తున్న గువ్వల బాలరాజు

**అచ్చంపేట, నవంబర్ 08 ప్రభాతవార్త:** జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నల్లమల్ల ప్రాంత ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని, అచ్చంపేట గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, అచ్చంపేట మళ్లీ మనదేనని, అచ్చంపేట అభివృద్ధి మనదేనని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం అచ్చంపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపిరామ్‌కు బీఆర్ఎస్ పార్టీతో కూడిన భీఫాం నామినేషన్‌ను గువ్వల బాలరాజు తన మద్దతుదారులతో కలిసి అందించారు. అంతకు ముందు బల్మూర్ మండలం కనకాల మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హ్యాట్రిక్ విజయాన్ని సాధించేందుకు దీవెనలు అందించాలని, భీఫాంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో పూజలు నిర్వహించి ఆశీర్వదించారు.



కనకాల మైసమ్మ ఆశీర్వాదం తీసుకుంటున్న గువ్వల బాలరాజు

అచ్చంపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ర్యాలీనిర్వహించి లింగాల చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కుతో ముచ్చటగా మూడోసారి అచ్చంపేట గడ్డపై గులాభి జెండాను ఎగురవేసేందుకు నల్లమల్ల ప్రాంత ప్రజలు ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడుతూ ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన నమ్మే పరిస్థితిలో నల్లమల్ల ప్రాంత ప్రజలు లేరని, 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అచ్చంపేటకు ఒరగబెట్టిందేమి లేదని, 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అచ్చంపేటలో జీవిస్తున్న ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలతో ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. రైతుబంధు, రైతు భీమా, దళితబంధు, బీసీ బంధులాంటి ఎన్నో పథకాలతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో మెలుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చేందుకు ముందుకు సాగిస్తామన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామీగా నిలిపేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిపే విధంగా ప్రవేశ పెట్టి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడుతున్న ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ ఆయన కొనియాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధే మూడోసారి అధికారంలోకి తీసుకొచ్చేందుకు దోహద పడుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంశీకృష్ణ గెలుపే తథ్యం

-యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య



వంగూరు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


**వంగూరు, నవంబర్ 08 ప్రభాతవార్త:** జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పల్లె పల్లెన కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నామని యువజన కాంగ్రెస్ అచ్చంపేట వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య పేర్కొన్నారు. బుధవారం టీపీసీసీ రేవంత్‌రెడ్డి జన్మదినం, అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ నామినేషన్ వేస్తున్న సందర్భంగా వంగూరు మండలంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి రంగాపూర్ గ్రామంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి అచ్చంపేట నల్లమల్ల ప్రాంతంలో డాక్టర్ వంశీకృష్ణను గెలిపించి అధికారం చేపట్టేందుకు మద్దతుగా పంపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు స్వలాభాల కోసం పాటు పడిన రాజకీయాలకు స్వస్తి పలికి సుస్థిరమైన పాలన కొనసాగించేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర ప్రజలుసుభిక్షంగా ఉంటారని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలు రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం రైతు, రైతు కూలీలకు భరోసాను కల్పిస్తూ వ్యవసాయ రంగాన్నిఅభివృద్ధిపర్చేందుకు మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు దోహద పడుతాయన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గ్యారెంటీ కార్డుతో ఇంటింటి ప్రచారం



**కొత్తకోట,నవంబర్ 8,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అందరికీ సంక్షేమం అందుతుందనే నమ్మకం ప్రతి ఒక్కరిలో కనిపిస్తుందని జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కొత్తకోట పట్టణంలో బుధవారం పాత జూనియర్ కళాశాల ఏరియాలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ గ్యారంటీలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో టిఆర్ఎస్ నాయకులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందాయని కాంగ్రెస్ ని గెలిపిస్తే ప్రతి ఇంటికి పథకాలు అందజెస్తామని అన్నారు.అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బిఆర్ఎస్ విఫలమైందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు.అరాచక పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ ను బొంద పెట్టి అవినీతి పాలనను అంతం చేయాలని కోరారు.అధికారంలోకి రాబోతుందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని గ్రామాలన్నీ కాంగ్రెస్ పార్టీ వైపే నాయకులు కార్యకర్తలు అంతా కాంగ్రెస్ పార్టీలోనే సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మధ్యతరగతి కుటుంబాల వారికి లాభం చేకూరుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని కొత్తకోట కోటపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొల్ల బాబు,ఎన్.జె బోయోజ్,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,పి మోహన్ రెడ్డి,రాములు యాదవ్,ఎంశాంత్‌రెడ్డి,నందవెంకటేష్,కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**గద్వాల ప్రతినిధి, నవంబర్8, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గద్వాల పట్టణం,(4,5 వార్డుల) జమ్మి చెడుకి చెందిన బిజెపి,కాంగ్రెస్ నాయకులు గంగాధర్ గౌడ్,శశిధర్ గౌడ్, మహీధర్‌గౌడ్, నరసింహయ్య శెట్టి,జోగున్ గౌడ్,కళ్యాణ్ పరుశరాముడు, మధు శేఖర్ బాబు పరుశురాముడు గౌడు,ఆశన్న,మహబూబ్ బాషా,వీరితో పాటు 150 మందికి పైగా మహిళలకు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే, నవంబర్ 30 తేదీ నాడు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు నాగర్‌రొడ్డి వెంకట్ నాయకులు సతీష్,కోడిగుడ్ల సలాం, వేణుగోపాల్, వెంకటన్న గౌడ్,ధర్మ నాయుడు రామాంజనేయులు, రాముడు, ప్రవీణ్, డీలర్,రవి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

- త్వరలో 3 కొత్త మండలాల ఏర్పాటు
- నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రం సమర్పిస్తున్న జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి నవంబర్ 08 ప్రభాతవార్త:** గత 10 సంవత్సరాల్లో సీఎం కేసీఆర్ సారథ్యంలో సబ్బండ వర్గాల సమ సమాజ నిర్మాణం జరిగిందని, సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయంగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ భీంతో కూడిన నామినేషన్ పత్రాలతో కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయంలో, కల్వకుర్తి పట్టణంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గోళి శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డిలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనునాయక్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ త్వరలో నియోజకవర్గ ప్రజలకు తీపి కబురు అందనుందని, త్వరలో 3 కొత్త మండలాల ఏర్పాటు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాలు మభ్య పెట్టే హామీలని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని హామీలు, ఇప్పుడు గుర్తుకొస్తున్నాయా అని ప్రశ్నించారు. కేసీఆర్ పట్ల కల్వకుర్తి ప్రజలకు చాలా విశ్వాసం ఉందని, రానున్నదని కేసీఆర్ సర్కార్ అని అన్నారు. కులమతాలకతీతంగా కేసీఆర్ పాలన అన్ని వర్గాల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమయ్యాయన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంలో 3వసారి ఎన్నికలకు వెళ్తున్నామని, ప్రజలు మరోసారి ఆశీర్వదించి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్‌లు తలసాని జనార్ధన్‌రెడ్డి, జూపల్లి భాస్కర్‌రావు, నాయకులు సూర్యప్రకాష్‌రావు,కొండూరు గోవర్ధన్, వెంకటయ్యగౌడ్, బన్నె శ్రీనివాస్, బన్నె శ్రీధర్, బండి నర్సింహ్మా, జోగు వీరయ్య, గంప వెంకటేష్, దశరథ్‌నాయక్, అర్జున్‌రావు తదితరులు ఉన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# బీజేపీతోనే సుస్థిర పాలన


- నామినేషన్ దాఖలు చేసిన దేవని సతీష్‌మాదిగ

**అచ్చంపేట, నవంబర్08 ప్రభాతవార్త:** అచ్చంపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం అచ్చంపేట పట్టణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి దేవని సతీష్‌మాదిగ నామినేషన్ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోడీ దేశ రక్షణ కోసం బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం శ్రమిస్తున్నారని, భారత దేశాన్ని ప్రపంచదేశాల్లోనే అగ్రగామీగా నిలిపేందుకు భారత ఖ్యాతిని చాటేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. బీజేపీ పాలనలోనే ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో మెలుగుతారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో అచ్చంపేట ప్రాంతాన్ని అన్ని విధాలుగా ఆగం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో అచ్చంపేట ప్రజలు కమలం వైపే ఉన్నారని, తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలోబీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న దేవని సతీష్‌మాదిగ

# కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ల పర్వం



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి రాజేష్‌రెడ్డి పక్షాన నామినేషన్ పత్రాలను సమర్పిస్తున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 08 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం శుభముహర్తన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి పక్షాన ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి ఒక నామినేషన్ దాఖలు చేయగా, ఆయన సతీమణి మర్రి జమున జనార్ధన్‌రెడ్డి పక్షాన మరో సెట్ నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.వెంకట్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఇరువురు గెలుపు కోసం తహతహలాడుతూ తమ వర్గీయులతో కలిసి ఎక్కడ కూడా తగ్గకుండా ర్యాలీలు నిర్వహిస్తూ నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేయకంటే ముందే పోటాపోటీన ప్రచారం కొనసాగిస్తూ గెలుపు దిశగా ముందుకు సాగుతున్నారు. అదే విధంగా స్వతంత్ర అభ్యర్థులుగా మూడావత్ బాలరాజు, నరిగే నరేందర్, చీమర్ల రాజేశ్వర్‌రెడ్డి, ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా మిద్దె రాములు, భారత కమ్యూనిటస్టు విప్లవకారుల సమైక్యత కేంద్రం మార్క్సిస్ట్ లెనినిస్ట్ పార్టీ నుంచి కడుకుంట్ల జానకి రాంరెడ్డిలు తమ నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.వెంకట్‌రెడ్డికి అందించారు.



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పిస్తున్న మర్రి జనార్ధన్‌రెడ్డి

# విద్యుత్ షాక్‌తో కోడె, పాడిగేదె మృతి

**లింగాల, నవంబరు 08 ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో కోడె,పాడిగేదె మృతి చెందిన సంఘటన లింగాల మండలంలో బుధవారం చోటు చేసుకుంది. రైతులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల పరిధి లోని జీల్గుపల్లి గ్రామానికి చెందిన సూరపురంరెడ్డి స్వామికి చెందిన కోడె పొలంలో మేతకోసం వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర విద్యుత్ షాక్‌తో మృతి చెం దింది. మృతి చెందిన కోడె విలువ రూ. 40 వేలు ఉంటుందని రైతు తెలిపారు. అదేవిధంగా లింగాల మండల కేంద్రానికి చెందిన చెంచేటి నరే ష్ రైతుకు చెందిన గేదె అప్పాయిపల్లి రోడ్డు పక్కన మలుపు మైసమ్మ దగ్గర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి షాక్‌తో మృతి చెందిందని రైతు తెలి పారు. మృతి చెందిన గేదె విలువ రూ. 90 వేలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

## 6 గ్యారెంటీ పథకాలపై అవగాహన



**వెల్దండ, నవంబర్ 08 ప్రభాతవార్త:** 6 గ్యారెంటీ పథకాలపై వెల్దండ మండల కేంద్రంలో సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ ఆధ్వ ర్యంలో కార్యకర్తలు గడప గడపకు తిరిగి పథకాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మట్ట వెంకటయ్యగౌడ్ మాట్లా డుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లయ్య, రషీద్, ఎర్ర శ్రీను, లింగం,కిష్టాలు, రామకృష్ణ, హామీద్, కృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.

## టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, మల్కాజ్‌గిరి ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకుంటున్న నాయకులు

**కల్వకుర్తి, నవంబర్ 8, ప్రభాతవార్త:** టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, మల్కాజ్‌గిరి ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో ఎంపీ రేవంత్‌రెడ్డి పేరిట ఏర్పాటు చేసిన కేక్‌ను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,పట్టణ అధ్యక్షులుచిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కట్ చేసి ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఎనుముల రేవంత్‌రెడ్డి ఎళ్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు కష్ట సుఖాల్లో పాలు పంచుకునే వ్యక్తి అని, ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వంలో అరాచకాలు ఎక్కువయ్యాయని, కేసీఆర్‌ను ఎదుర్కొనే ఏకైక వ్యక్తి రేవంత్‌రెడ్డి ఒక్కరేనన్నారు. నాలుగు కోట్ల ప్రజలు మెచ్చే నాయకుడు ఈ ప్రాంత వాసుడు కావడం మనందరి అదృష్టమన్నారు. అదే విధంగా కల్వకుర్తిపట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

**కల్వకుర్తి, నవంబర్8, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన ఈడమోని దేవమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. బుధవారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి ఎడ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.10వేల ఆర్థిక సహయన్ని అందించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ ఎడ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో యువతకు చేయూతనివ్వడం కోసం ఎడ్మ మెమోరియల్ ట్రస్ట్ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, కోఆప్షన్ సభ్యులు మనోహర్‌రెడ్డి, నూనె శ్రీనివాస్, బావండ్ల మధు, రుక్కయ్య, వెంకటేష్‌యాదవ్, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన సరితమ్మ

**గద్వాల ప్రతినిధి,నవంబర్ 8,ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్ లో రిటర్నింగ్ అధికారికి కాంగ్రెస్‌పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ నామినేషన్ దాఖలు అందజేసినారు.ఆమె వెంటన్యాయవాది షఫీవుల్లా,కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీదేవి బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,మధుసూదన్ బాబు,ఆనంద్ గౌడ్ ఉన్నారు.



## నామినేషన్ దాఖలు చేసిన మేఘారెడ్డి



నామినేషన్ దాఖలు చేసిన మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 8, ప్రభాతవార్త:** వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం పెద్దమందడి ఎంపీపీ తూడి మెగారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తన పేరిట, తన భార్య పేరిట ఉన్న ఆస్తులు, చేసిన అప్పులు ప్రభుత్వానికి చెల్లించిన పన్నులు వంటివి తన ఆఫిడవిట్ లో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన అనుచర గణంతో చాలా సాధాసీదాగా వెళ్లి ఐదు మంది సభ్యులతో కలిసి ఒక సెట్టును ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ తిరుపతి రావు కు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, ఏఐసీసీ పెద్దలు డాక్టర్ జి. చిన్నారెడ్డిల ఆశీస్సులతో వనపర్తి ప్రజల ఆకాంక్షల మేరకు తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గద తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని వనపర్తిలో నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, ఉద్యమ నేత లక్కాకుల సతీష్ కుమార్, కౌన్సిలర్లు, బ్రహ్మం చారి, బాపనిపల్లి, వెంకటేష్, మధుసూదన్ గౌడ్, మాజీ కుమార్, కౌన్సిలర్లు బ్రహ్మం చారి, బాపనిపల్లి వెంకటేష్, మధుసుదన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రమేష్‌గౌడ్, నాయకులు రహీం, జగత్ పల్లి గట్టు యాదవ్, పోలికే పాడు సత్యశీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుధవారం రెండు నామినేషన్లు దాఖలు

**గద్వాల ప్రతినిధి, నవంబర్8, ప్రభాతవార్త:** తెలంగాణా సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా బుధవారం రెంబు నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఐ డి ఓ సిల లోని రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ఛాంబర్ నందు కాంగ్రెస్ పార్టీ తరపున గద్వాల నియోజకవర్గం నకు ఎమ్మెల్యే అభ్యర్థిగా సరిత నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా (బహుజన సమాజ్ పార్టీ )బీఎస్పీ పార్టీ తరపున పరమాల కృష్ణ నామినేషన్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు. వారి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి క్షుణ్ణంగా పరిశీలించి స్వీకరించారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**కొత్తకోట, నవంబర్ 8, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికల జోరు కొనసాగుతుంది. బుధవారం కొత్తకోట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన వివిధ కుల సంఘాల నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొత్తకోట మున్సిపాలిటీ కి చెందిన నాయీ బ్రాహ్మణ సోదరులు టీడీపి కార్యకర్తలు రాములు, రామస్వామి, వెంకటేష్, కృష్ణయ్య, నాగరాజు, రామచంద్రయ్య, బోయ శాంతయ్య, నారల శ్రీను, నారల వెంకటయ్య, తదితరులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతితులు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చెర్మెన్ రజిని సాయిచంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అంటే కన్నతల్లి లాంటిదని అందరం కలిసిమెలిసి మళ్ళీ మన ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. పాత కొత్త అనే తేడా లేకుండా కలిసి పని చేయాలని కోరారు. దేవరకద్ర గడ్డ మీద ఆలన్న జెండా ఎగరాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జడ్పిటీసీ విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలనారాయణ, గాడిల ప్రశాంత్, భీమ్ రెడ్డి, బాబు రెడ్డి, కొండరెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, శ్రీనుజి, గోపాల్ రెడ్డి, శేఖర్ గౌడ్ కుర్మయ్య, వినోద్ కిరణ్, మహేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో ముగ్గురు నామినేషన్లు




నామినేషన్ దాఖలు చేస్తున్న బిజెపి అభ్యర్థి

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు08 ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికల లో భాగంగా బుధవారం నారాయణపేట 73 అసెంబ్లీ నియోజకవర్గానికి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాం చందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున పర్ణికరెడ్డి చిట్టెం తన నామినేషన్ ఎన్నికల అధికారికి అందజేశారు. అలాగే భారతీయ జనతా పార్టీ తరపున రతంగ్‌పాండురెడ్డి నామినేషన్ ఎన్నికల అధికారికి అందజేశారు. అలాగే బహుజన సమాజ్ పార్టీ తరపున బొదిగెలి శ్రీనివాసులు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేయగా వాటిని పరిశీలించి స్వీకరించడమైనదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## పాలమూరు కాషాయమయం..

**- వందలాది మందితో ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థి**

**- మహబూబ్‌నగర్ అభివృద్ధే నా లక్ష్యం : ఏపీ మిథున్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్8 ప్రభాతవార్త:** పాలమూరులో కాషాయమయమైంది. మహబూబ్‌నగర్ బీజేపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి బుధవారం నామినేషన్ వేశారు. ముందుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకున్నారు. ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిథున్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా బీజేపీ కేంద్ర మంత్రి వీకే సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మిథున్‌కు మద్దతుగా వందలాది కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉందని ప్రజలు గుర్తించాలని కోరారు. బీఆర్ఎస్ అవినీతి, అక్రమ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. పింఛన్లు, రైతువేదికలు, కల్లాలు, మరుగుదొడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలలల ఆధునీ కికీరణ లాంటి ఎన్నో పథకాలకు కేంద్రమే నిధులు ఇస్తుందన్నారు. కార్యక్రమం లో మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మ చారి, రాష్ట్ర నాయకులు, పదాధికారులు, వివిధ మండలాలల నాయకులు పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న బీజేపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి

# అభివృద్ధి కోసం అనుక్షణం పనిచేశా..

**వనపర్తి జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపడమే నా లక్ష్యం : మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి క్రైం. నవంబర్ 8, ప్రభాతవార్త:** ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి కోసం అనుక్షణం పనిచేశానని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ని ఆయన నివాసంలో పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా శ్రమిస్తున్నానని తెలిపారు. అభివృద్ధిలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ ల తర్వాతి స్థానంలో వనపర్తిని నిలిపానని, ఒక ప్రణాళిక ప్రకారం అన్ని రంగాల్లో ముందుంచాలనని, భవిష్యత్ లో వ్యవసాయిక జిల్లాలలో దేశంలోనే అగ్రస్థానంలో ఉంచుతానని పేర్కొన్నారు. జరిగిన పనులు మీ కళ్ల ముందు ఉన్నాయని, ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కొత్త సూగూరు సర్పంచ్ జూదం వెంకటేష్ ఆధ్వర్యంలో 80 మంది గ్రామస్థులు, పెబ్బేరు మండల యువజన అధ్యక్షుడు సందీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శాగాపూర్ గ్రామానికి చెందిన 200 మంది కాంగ్రెస్, నాయకులు వేరు వేరుగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పాత, కొత్త నాయకులు అందరు కలిసి పని చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులంతా బీఆర్ఎస్ వైపే..!!

**- జిల్లా మత్స్యకార సంఘం చైర్మన్ మనెమోని**



సమావేశంలో మాట్లాడుతున్న మనెమోని సత్యనారాయణ

**భూత్పూర్, నవంబర్8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ముదిరాజులంతా బీఆంఎస్ వైపే ఉన్నారని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్లు మత్స్యకారులు, బీసీల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌కే తమ సంపూర్ణ మద్దతు తెల్పుతారని జిల్లా మత్స్యరార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారయణ స్పష్టం చేశారు. బుధవారం జరిగిన ముదిరాజ్‌ల ముఖ్యనేతల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు మనెమోని తెలిపారు. రాష్ట్రంలో బీసీ వర్గంలో వెనకబడిన ముదిరాజ్‌లు, మత్స్యకారుల సంక్షేమం కోసం మిషన్ కాకతీయ పేరిట చెరువులు, కుంటల్ని నిర్మించి ఏటా కోట్ల సంఖ్యలో చేపవిత్తనాలు వదిలి చెరువుల యాజమాన్య హక్కుల్ని ముదిరాజ్‌లైన మత్స్యకారులకే అప్పగించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. సీఎంగా కేసీఆర్ అధికారం చేపట్టాక పదేళ్ల కాలంలో ముదిరాజ్, మత్స్యకారులు ఎంతో ఘణనీయమైన అబివృద్ధి, స్వావలంభన సాధిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లు కారు గుర్తుకే ఓటు వేసి మళ్లీ కేసీఆర్‌నే ముఖ్యమంత్రిని చేస్తారని, ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మూడోసారి దేవరకద్ర ఎమ్మెల్యేగా గెలిపిస్తారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు పుట్టబాల్, దేవరకద్ర ఏఎంసీ చైర్మన్ వెంకటేష్, మాజీ ఎంపిపి గోపాల్, డైరెక్టర్ రంగస్వామి,, పాలెం బాలయ్య, అంజనేయులు, బంగారు వెంకటయ్య, చంద్రశేఖర్, నారాయణ, ఆకుల వెంకటయ్య, బోల వెంకట్రాములు, మూసబాబు, వేమునరేష్‌కుమార్, బుచ్చన్న, బోల శేఖర్, సాయికుమార్, గౌరయ్య, శ్రీశైలం, మదనాపురం వెంకటస్వామి, ఎఫ్‌సిఎస్ వెంకటరాములు, అజ్జకోలు సర్పంచి సత్యం, రాజు, స్వామిలతో పాటు పలువురు ముదిరాజ్ సర్పంచులు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు ఓడించాలి

**◆ సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు**



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు

**అమరచింత, నవంబర్8, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి పార్టీని, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించాలని వనపర్తి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని ప్రధానమంత్రి హామీ ఇచ్చిన ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని అలాంటి పార్టీని ప్రజలు తీరస్కరించాలని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పున్నారని కార్మికులకు సంబంధించిన జీవోలను అమలు చేసి కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వమని రైతుల హక్కుల కోసం ఢిల్లీలో రైతులు ధర్నా చేస్తే రైతులను కాల్చి చంపిన చరిత్ర బిజెపి పార్టీ దని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన ఇప్పటివరకు సెంటు భూమి ఇవ్వలేదని. మళ్లీ దళిత, గిరిజనులను మోసం చేయడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర పండుతుందని ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మరని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలు తిరస్కరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శి కుతుబ్, రఘు, శ్యాంసుందర్, ఇబ్రాయిల్ పాల్గొన్నారు.

# సకలజనుల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

**● బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి**



**వీపనగండ్ల, నవంబర్ 8, ప్రభాతవార్త:** సకలజనుల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో పుల్గర్ చర్ల సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి ప్రోత్సాహంతో ఉప సర్పంచ్ నరేష్, అమలి సంఘం అధ్యక్షులు బాలచంద్రయ్య, బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలోనే రెండు సంవత్సరాటు కరోనాతో ఇబ్బంది పడిన మిగిలిన మూడు సంవత్సరాలలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు పుల్గర్ చర్ల గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. డబల్ రోడ్డు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ పనులు, కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. సింగోటం గోపాల్ దిన్నె లింకు కెనాల్ పూర్తి అయితే సాగునీటి సమస్య తీరునుందని తెలిపారు. 400 కే వంట గ్యాస్ సిలిండర్ పేద మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద రూ 3000 రైతుబంధు ఎకరాకు 16,000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి చూసి ఆశీర్వదించాలని కారు గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షులు కోదండ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఎద్దుల సురేందర్‌రెడ్డి, గాలెన్న, నరేష్, జుర్రు బొజ్జన్న, తిరుపతయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ మైనార్టీల బాగు కోరిండు


**మైనార్టీలు కాంగ్రెస్ పాలనలో బాగుపడలేదు : హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ**



మాట్లాడుతున్న మంత్రి మహమూద్ అలీ, హాజరైన నాయకులు, ప్రజలు

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 8 ప్రభాతవార్త:** దేశనికి స్వాతంత్రం వచ్చాక మైనార్టీల బాగు కోరింది మహాత్మాగాంధి అని ప్రస్తుతం తెలంగాణ సీఎం కెసిఆర్ మైనార్టీలకు రక్షణ కల్పిస్తూ వారి అభిజ్ఞత కోసం అనేక సంక్షేమ పథకాలు, కాలేజీలను ప్రారంభించి తలరాతను మార్చాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ అన్నారు. నియోజకవర్గంలో మోహన్‌రెడ్డి కంపౌండ్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఇంతియాజ్, ఇబ్రహీం, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీ పిల్లలు చదువుకోవడానికి రాష్ట్రంలో 204 మైనార్టీ కస్తూర్బా రెసిడెన్షియల్ స్కూలు ప్రారంభించి మైనార్టీ పిల్లలు చదువుకునేలా చేశారని మైనార్టీల అభివృద్ధి కోసం కెసిఆర్ ప్రభుత్వం 3 వందల కోట్ల నిధులను ఖర్చు చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి మారాలంటే మత కల్లోలు రేగేవి కాని కెసిఆర్ ప్రభుత్వం ముఖ్యమంత్రిమారే ప్రసక్తే లేనందున మతకల్లోలాలు జరగలేదన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ ఊరేగింపుల్లో మత సామరస్యానికి విఘాతం కలగకుండా జరుపుకోవాలని కెసిఆర్ ప్రభుత్వంశాంతి భద్రతల్లో తీసుకుంటున్నచర్యలకు నిదర్శనమని అన్నారు. తెలంగాణరాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ఎంఐఎం తో కలుస్తాం బిజెపి, కాంగ్రెస్‌తో చేతులు కలిపేస్తే లేదని ఆయన అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఆర్థికంగా వెనుకబడిన మైనార్టీల బాగుకోసం షాదీముబారక్, మైనార్టీ బంధు, ఉన్నత చదువుల కోసం లక్ష రూపాయలు ఇస్తుందని, 50సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మైనార్టీ సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం లేదని ఆనాడు స్వాతంత్రం వచ్చిన తర్వాత మహాత్మాగాంధి ముస్లిం రక్షణ కొరకు పాటుబడిన మహాత్మాగాంధిని మతోన్మాదులు చంపేశారని, ఇప్పుడు కెసిఆర్ కూడా అదేవిధంగా ముస్లింలకు రక్షణ కల్పిస్తూ మైనార్టీల సంక్షేమం కోసం కెసిఆర్ కట్టుబడి ఉన్నారని, ప్రస్తుతంసీఎం నేనుఅంటున్న ఒకప్పటివిశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, ఎబివిపి కార్యకర్త ఆ వ్యక్తి పాలనలో మైనార్టీలకు రక్షణ కల్పిస్తారని ఏ రకంగా మైనార్టీల భావిస్తున్నారని ఈ విషయాన్ని మైనార్టీలందరూ ఆలోచించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ఎంఐఎంతో కలుస్తాం బిజెపి, కాంగ్రెస్‌తో తెలియదని అన్నారు. జనత, జనతాదళ్ రాజకీయ పదవుల్లో ఉన్నప్పుడు తన తండ్రికి ప్రాణ రక్షణ ఉండేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే కాగానే తన తమ్ముడు చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి, తండ్రి చిట్టెం నర్సిరెడ్డి సంఘ విద్రోహ శక్తులు పొట్టన పెట్టుకున్నారని అందుకే నేను కాంగ్రెస్ పార్టీ మారాల్సివచ్చిందని చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు.

## బిసిని సీఎం చేస్తాను అని చెప్పిన ఏకైక పార్టీ బిజెపి



**వీపనగండ్ల, నవంబర్9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వీపనగండ్లలో బుధవారం బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి వల్లనే రాష్ట్రం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంతని కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థి ఏల్లేని సుధాకర్ రావును గెలిపించాలని కోరారు. వెల్లిన సుధాకర్ రావు తన ఉద్యోగ జీవితాన్ని వదులుకొని నిరుపేదల కోసం కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పోరాడుతున్నారని, సిద్దే శ్వరం బ్రిడ్జిని కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి సాధించి పనులు పూర్తి చేస్తున్నారని తెలియజేశారు. సబ్సిడీ పై ఎరువులు సాగు పెట్టుబడికి 6000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి నారాయణ, శరత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం



**గద్వాల ప్రతినిధి, నవంబర్8, ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలో సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ధరూర్ మండలం ఖమ్మంపాడు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి సర్పంచ్ పార్వతమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

శెట్టి ఆత్మకూరు గ్రామం నుంచి....గద్వాల మండలం శెట్టి ఆత్మకూరు గ్రామానికిచెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పాతపాలెం, ఈర్లబండ నుంచి. కేటిదొడ్డి మండల పరిధిలోని పాతపాలెం, ఈర్లబండ గ్రామాల నుండి బిఆర్ఎస్ బీజెపి నాయకులు జనార్దన్, మల నరసింహులు, ఈర్లబండ ఖాసీం సాబ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, మధు సూదన్ బాబు, పాతపాలెం శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్, ఆలూరు రవి, నరసింహులు, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం



**భూత్పూర్, నవంబర్8, ప్రభాతవార్త:** భూత్పూర్ మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్‌లు బుధవారం భూత్పూర్ మండలంలోని భట్టుపల్లి, ఏవీఆర్ కాలనీ, చౌలతండాలలో ఎమ్మెల్యే ఆలకు మద్దతుగా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పాలనలో తండాలు గ్రామ పంచాయతీలుగా రూపుదిద్దుకుని గణనీయంగా అభివృద్ధి చెందాయని ఎంపిపి కదిరే, మున్సిపల్ చైర్మన్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్, దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి మూడోసారి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేర్పడేందుకు బీఆర్ఎస్‌కు ఓట్లు దోహదం చేయాలని కోరారు. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ గులాబీ పవనాలు వీస్తున్నాయని, ఎవరెన్ని అడ్డంకులు కల్గించినా, ఎవరెన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన రాష్ట్రంలో కారు జోరును ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తూముశ్రీనివాస్‌రెడ్డి, రాము రాథోడ్, మేకల సత్యనారాయణ, భట్టుపల్లి సర్పంచి అంజనేయులునాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉప సర్పంచి పార్వతమ్మ నాగిరెడ్డి, నాయకులు గోపాల్‌రాజ్, జైపాల్ నాయక్, పాండునాయక్, దశరథ్‌నాయక్, తారు నాయక్, శివరాజ్, రమేష్, రంగారెడ్డి, మాధవరెడ్డి, పాండునాయక్, శ్రీనునాయక్, భీమ్లానాయక్, రాందస్ నాయక్, తిరుపతిరెడ్డి, చెన్నకేశవులు, నాగరాజ్, కృష్ణమ్మ, మనెమ్మ పాల్గొన్నారు.

## కొప్పునూరులో గడపగడపకు కాంగ్రెస్



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**చిన్నంబావి, నవంబర్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ 6 గ్యారెంటీల పథకంను కాంగ్రెస్ అమలు చేయబోతుందని ప్రజలకు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు అవగాహన కల్పించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే ప్రజలకు అందుబాటులో రాబోతున్నాయని కొప్పునూర్ గ్రామ ప్రజలకు ఇంటి ఇంటికి గ్యారెంటీ కార్డు...ఇచ్చి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి మాజీ మంత్రి జూపల్లి కృష్ణరావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ తరగన్ లక్ష్మయ్య, వడ్డేమాన్ బిచ్చన్న, తగరం రవి వర్మ, తగరం శ్రీనివాసులు, కత్తి వెంకటస్వామి, తగరం కాన్సిరాం, తగరం నాని, కత్తి రాధాకృష్ణ, తగర మనోజ్, కత్తి శంకర్, కత్తి రాముడు, గంధం వెంకటేశ్వర్లు, తగరం రాంబాబు, వడ్డేమాన్ రాజు, వడ్డేమాన్ వెంకటేష్, కత్తి నాగ స్వామి, శర్ఫుదిన్, కత్తి చంద్రయ్య, కత్తి రోబో, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ లక్ష్మారెడ్డి రావాలి

**పోలేపల్లి ఆరెకటిక, మాల కులసంఘాల సభ్యుల మద్దతు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 08 ప్రభాతవార్త :** జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి రోజుకో సంఘం నాయకులు కలిసి మద్దతు తెలుపుతున్నారు. పోలేపల్లి గ్రామానికి చెందిన పలు రకాల కులాలు, ఆరెకటిక కులస్థులు, మాల కులం వారి సంఘం ఆధ్వర్యంలో తామంతా లక్ష్మారెడ్డి వెంటే ఉంటామంటూ ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే మా బతుకులు మారాయని బిసి కుల వృత్తుల వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ. లక్ష రూపాయలను అందిస్తుందని తెలిపారు. మాల కులంవారు దళితబంధుతో మారుతాయని తెలిపారు. ఈసందర్భంగా వారు తమకు అండగా నిలిచిన ప్రభుత్వం వెంటే ఉంటామంటూ, లక్ష్మారెడ్డికే తమ పూర్తి మద్దతు అంటూ ప్రతిజ్ఞ చేశారు. మళ్లీ లక్ష్మారెడ్డి సారే గెలవాలని కెసిఆర్ ప్రభుత్వమే రావాలని కోరారు. తెలంగాణ వచ్చాకే తమకు పథకాలు దరి చేరుతున్నాయని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ఎప్పటిలాగే కొనసాగాలంటే మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే రావాలని కోరారు. కారు గుర్తుకు ఓటువేసి లక్ష మెజార్టీ అందించే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరారు.

**ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక**

కుల మతాల పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని, పేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తున్న బిఆర్ఎస్ వెంటే ఉంటామంటూ మహబూబ్‌నగర్ జిల్లా బిజెపి పదాధికారి వెంకట్రామరెడ్డి తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధిలో తనవెంట కలసి వస్తున్న వెంకట్రామిరెడ్డికి స్వాగతం పలికారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**కొత్తకోట, నవంబర్ 8,ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బిఆంఎస్ ముఖ్య నాయకులు లతీఫ్ ఆధ్వర్యంలో 196 మంది బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,9వవార్డ్ నుండి బిఆర్ఎస్ నాయకులు మగ బూల్ ఆధ్వర్యంలో ఖలీల్,అలీ,నజీర్ తదితర 130 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,ఎంఐఎంపార్టీకి చెందిన నాయకులు ఎజాజ్, అలీ, అజ్జు ఆధ్వర్యంలో 74 మంది కార్యకర్తలు,టీడీపీ నాయకులు సూల్తాన్ ఆధ్వర్యంలో 26 మంది నాయకులు పెద్ద ఎత్తు ఆయా పార్టీల కు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్ రెడ్డి,దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూధన్ రెడ్డి,టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా కొత్తకోటమున్సిపాలిటీ కేంద్రానికి విచ్చేసిన జిఎం ఆర్‌కు అపూర్వస్వాగతం పలికిన నాయకులు,కార్యకర్తలు,అనంతరం నేడు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదినంసందర్భంగా కేక్‌కట్ చేసి,రేవం త్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిననాయ కులు,కార్యకర్తలు.

## బడుగు బలహీన వర్గాల ప్రతినిధి సింగోటం రామన్న

**చిన్నంబావి, నవంబరు 08 ప్రభాతవార్త:** ఆశాజ్యోతి అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు సింగోటం గ్రామ ముద్దుబిడ్డ రామన్న హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయంలో బిజెపి పార్టీలో చేరారు. బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు లక్ష్మణ్ బిజెపి పార్టీ కండువాను సింగోటం రామన్నకి కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలో గత పాలకుల వైఖరిని తిప్పికొట్టేందకు బిజెపి పార్టీలో చేరాన న్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బిజెపిపార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మణ్‌కు పూలబొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అపురూప శివన్న పాల్గొన్నారు.

## పాపగల్‌లో రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 8 ప్రభాతవార్త:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను తాడూరు మండలం పాపగల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా కలిసి ప్రభుత్వ పాఠశాల వద్ద కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. రేవంత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు తామంతా కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీరమేశ్, కాంగ్రెస్ యువ నాయుడుభాస్కర్‌రెడ్డి, మాజీసర్పంచ్ నారాయణ, నాయకులు గోవా కృష్ణారెడ్డి,ప్రతాప్‌రెడ్డి, లింగం,బాలరాజు, తాహేర్, కావలి పరుశరాం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**వంగూరు, నవంబర్ 08 ప్రభాతవార్త:** జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పల్లె పల్లెన కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నామని యువజన కాంగ్రెస్ అచ్చంపేట వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య పేర్కొన్నారు. బుధవారం టీపీసీసీ రేవంత్‌రెడ్డి జన్మదినం, అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ నామినేషన్ వేస్తున్న సందర్భంగా వంగూరు మండలంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి రంగాపూర్ గ్రామంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి అచ్చంపేట నల్లమల్ల ప్రాంతంలో డాక్టర్ వంశీకృష్ణను గెలిపించి అధికారం చేపట్టేందుకు మద్దతుగా పంపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు స్వలాభాల కోసం పాటు పడిన రాజకీయాలకు స్వస్తి పలికి సుస్థిరమైన పాలన కొనసాగించేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర ప్రజలుసుభిక్షంగా ఉంటారని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలు రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం రైతు, రైతు కూలీలకు భరోసాను కల్పిస్తూ వ్యవసాయ రంగాన్నిఅభివృద్ధిపర్చేందుకు మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు దోహద పడుతాయన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గ్యారెంటీ కార్డుతో ఇంటింటి ప్రచారం

**కొత్తకోట,నవంబర్ 8,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అందరికీ సంక్షేమం అందుతుందనే నమ్మకం ప్రతి ఒక్కరిలో కనిపిస్తుందని జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వేములు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.కొత్తకోట పట్టణంలో బుధవారం పాత జూనియర్ కళాశాల ఏరియాలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ గ్యారంటీలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో టిఆర్ఎస్ నాయకులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందాయని కాంగ్రెస్ ని గెలిపిస్తే ప్రతి ఇంటికి పథకాలు అందజేస్తామని అన్నారు.అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బిఆర్ఎస్ విఫలమైందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు.అరాచక పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ ను బొంద పెట్టి అవినీతి పాలనను అంతం చేయాలని కోరారు.అధికారంలోకి రాబోతుందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని గ్రామాలన్నీ కాంగ్రెస్ పార్టీ వైపే నాయకులు కార్యకర్తలు అంతా కాంగ్రెస్ పార్టీలోనే సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మధ్యతరగతి కుటుంబాల వారికి లాభం చేకూరుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని కొత్తకోట కోటపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొల్ల బాబు,ఎన్.జె బోయోజ్,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,పి మోహన్ రెడ్డి,రాములు యాదవ్,ఎంశాంత్‌రెడ్డి,నందవెంకటేష్,కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తి, నవంబర్8, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన ఈడమోని దేవమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. బుధవారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి ఎడ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయన్ని అందించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ ఎడ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో యువతకు చేయూతనివ్వడం కోసం ఎడ్మ మెమోరియల్ ట్రస్ట్ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, కోఆప్షన్ సభ్యులు మనోహర్‌రెడ్డి, నూనె శ్రీనివాస్, బావండ్ల మధు, రుక్కయ్య, వెంకటేష్‌యాదవ్, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- ●అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వాదించండి
- ●నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా
- ●దేవరకద్ర బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**అడ్డాకుల, నవంబరు 08 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో బుధవారం అడ్డాకుల మండలంలో కాటవరం, రామచంద్రాపురం, వర్నె, ముత్యాలంపల్లి, గ్రామాలలో పర్యటించి ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మంగళహారతులతో, పుష్పాలతో బ్యాండ్ భజంత్రీలు, ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలైనా సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణ ప్రజలు అభివృద్ధికి నోచుకోక గోసపడినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం సీఎం కెసిఆర్ ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొదించి ఒకప్పుడు ఈ ప్రాంతం ఎడారిగా ఉండేది ఇప్పుడు కృష్ణా జలాలతో వాగుపారడం చెక్ డ్యాములు నిర్మించుకోవడం భూగర్భ జలాలు పెరగడం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారింది. సాగు,త్రాగునీరు కృష్ణా జలాలను మిషన్ భగీరథ ద్వారా గ్రామాలలో ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా చేశారు. అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం ప్రజలు అండగానిలిచి ఆదరించాలని గ్రామాలలో మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని పేదప్రజలు అభ్యున్నతి కొరకు తెలంగాణ రాష్ట్రం కృషి చేస్తుందని పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల అవసరాలకు అభ్యున్నతి లక్ష్యంగా రూపొందించిందని అన్నారు. కార్యక్రమంలో మండల జడ్పీటిసి నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, ఎంపిపి నాగార్జునరెడ్డి, వైస్ రాధిక, మండల పార్టీ అద్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు అవుల సుజాత, మండల యూత్ ప్రెసిడెంట్ బాలరాజు, సింగిల్ విండో అధ్యక్షులు జితెందర్‌రెడ్డి, కందూరు దేవస్థానం, ఆలయ ఛైర్మన్ రమేష్‌గౌడ్, ఎంపిటిసిల సంఘంఅధ్యక్షులురంగన్నగౌడ్,సర్పంచ్‌ల సంఘంఅధ్యక్షులు జయన్నగౌడ్, సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, వివిధగ్రామాలసర్పంచ్‌లు, ఎంపిటిసిలు,బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పనిచేస్తే ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు

- ●నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి
- ●వట్టెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు



ఆలయ అర్చకుల ఆశీర్వచనాలు తీసుకుంటున్న మర్రి దంపతులు

**బిజినేపల్లి, నవంబరు 08 ప్రభాతవార్త:** ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పనిచేస్తే ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని నాగర్‌కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం పూజలు నిర్వహించి నామినేషన్ వేసేందుకు బయలుదేరారు. మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో నిలబెట్టానని, భావితరాలకు బంగారు భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా పని చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంల సాగు,తాగునీరు, కరెంటు, రహదారులు నిర్మించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో నాగర్‌కర్నూల్ పట్టణాన్ని నవీన ఆధునిక పట్టణంగా రూపుదిద్దడం జరిగిందన్నారు. జరిగిన అభివృద్ధి ప్రజల కళ్లముందు కనబడుతుందని నియోజకవర్గాన్ని విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. తెలంగాణలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలు ఏం కోరుకుంటున్నారో కెసిఆర్‌కు తెలుసని అన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని అడ్డుకునే కాంగ్రెస్ కావాలా తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న బిఆర్ఎస్ కావాలో ప్రజలకు తెలుసు అని చెప్పారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవడం పక్క అని బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి వేగంగా సాగుతుందన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణి ఉండదని, రైతుబంధు రాదని 24 గంటల కరెంటుపోయి మళ్లీ చీకటిరోజులు రావడం ఖాయమన్నారు. దళితజాతి, దళితబంధు, పల్లె దవాఖానాలు, అమ్మఒడి, మెడికల్ కాలేజీ, వ్యవసాయ కళాశాలలు అభివృద్ధి సంక్షేమం బిఆర్ఎస్ తోనే సాధ్యమయ్యాయని వివరించారు. గతంలో రైతులు నెలల తరబడి భూ సమస్యలపై కార్యాలయాల చుట్టు తిరిగేవారని ధరణి రావడంతో క్షణాల్లో సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. అంతకు ముందు మాజీమంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి జమున దంపతులు బిఫామ్‌తో వట్టెం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి అర్చకుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కా రఘునాథన్‌రెడ్డి, నాగం శశిధర్‌రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ గంగనమోని కిరణ్, ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ బాలరాజుగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పులెందర్‌రెడ్డి, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగి విజయ్,రైతుబంధు అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెక్‌డ్యాంను పరిశీలించిన అధికారులు



చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న అధికారులు

**చిన్నచింతకుంట, నవంబరు 08 ప్రభాతవార్త:** మండల కేంద్ర సమీపంలోని వాగులో నిర్మించిన చెక్‌డ్యాంను తొలగించాలని బిజెపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం చేపట్టిన బంద్‌కు బుధవారం జిల్లా అధికారులు స్పందించి చెక్‌డ్యాంను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కరంగా మారిన చెక్‌డ్యాం కరకట్ట యొక్క పరిస్థితిని ప్రజల సమక్షంలో ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి అధికారులు పరిశీలించారు. తక్షణమే జిల్లా కలెక్టర్‌కి నివేదిక అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు స్పందిస్తూ ప్రజలకు అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్న ఈ చెక్‌డ్యాంను అధికారులు పరిశీలనకు రావడం మంచిదని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్షణమే చెక్‌డ్యామ్‌నుతొలగించే నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. చెక్‌డ్యాం నీళ్లు పోయేలా త్వరగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. చెక్‌డ్యామ్‌ను ఇరిగేషన్ ఈఈ ప్రతాప్‌సింగ్, ఆర్‌అండ్‌బి ఈఈ స్వామి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, భూత్పూర్ సిఐ రామకృష్ణ, ఎస్ఐ ఆర్ రమేష్, బిజెపి జిల్లా నాయకులు నంబిరాజు, దేవరకద్ర బిజెపి కన్వీనర్ కురువ రమేష్, స్థానికులు బత్తుల బాలరాజులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# శీనన్న వెంటే ఉంటాం..

- కాంగ్రెస్, బీజేపీతోపాటు పలు సంఘాల మద్దతు
- లక్ష మెజార్టీ సాధనలో భాగస్వాములవుతామంటూ తీర్మాణం..



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్8 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన పలు కులసంఘాలు, వివిధ పార్టీలో నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. తామంతా శీనన్న వెంటే ఉంటామంటూ తీర్మాణం చేశారు. మహబూబ్‌నగర్ న్యూటౌన్‌లోని బీఆర్ఎస్ పార్టీలో జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వంట కార్మికుల సంఘం అధ్యక్షుడు కాలే నరేందర్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఎండీ రహీం, షకీల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ కి చెందిన సుమారు 50 మందికి పైగా మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ రూరల్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ బీజేపీ నాయకులు 30మంది మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. హన్వాడ మండలం టంకర గ్రామానికి చెందిన బీజేపీ , కాంగ్రెస్ నాయకులు బొంగురాజు, మల్లేష్, నరేష్,శ్రీను, వెంకటేశ్, నాగరాజు, బాలమ్మతో సహా పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ సోమవంశీ ఆర్య క్షత్రియ సమాజ్ మంత్రికి మద్దతు తెలిపింది. శ్రీనన్న లక్ష మెజార్టీలో తామంతా భాగస్వాములు అవుతాం అంటూ తీర్మాణం చేశారు.బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లాకార్యాలయంలో ఆ సంఘం నాయకుడు సుభాష్‌రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయా సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ గత తొమ్మిదేండ్ల చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూడాలని, గత ప్రభుత్వాలకు ఇప్పటికీ తేడా గుర్తించాలని కోరారు. గత ప్రభుత్వాలు కనీసం 15రెటజులకు కూడా ఒకసారి తాగునీరు కూడా ఇవ్వలేదని, నేడు ఆ దుస్థితి ఉందా ఒక్కసారి గమనించాలన్నారు. మహబూబ్‌నగర్ గతానికి ఇప్పటికీ తేడా గుర్తించాలని మంచి చేస్తున్న ప్రభుత్వాన్నే మళ్లీ గెలిపించాలని కోరారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# నవాబుపేటలో కాంగ్రెస్‌కు బీటలు..

- హస్తాన్ని వీడి కారెక్కిన ఇద్దరు ముఖ్యనేతలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 8 ప్రభాతవార్త:** నవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ముఖ్యనేతలు హస్తాన్ని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్, నవాబుపేట యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫాజిల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంవలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున చేసిన అభివృద్ధి సంక్షేమ, పథకాల వల్ల సర్పంచులకే పేరు వచ్చిందని గతంలో ఎన్నడూ లేనంతగా పల్లెలు రూపురేఖలు మారాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం మరింతగా కొనసాగాలంటే మళ్లీ కారు గుర్తుకే ఓటేయాలని పిలుపునిచ్చారు. మంచి చేసిన ప్రభుత్వాన్నే మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.



కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# నామినేషన్ల జోరు..

- మహబూబ్‌నగర్ జిల్లాలో 9 మంది దాఖలు



మహబూబ్‌నగర్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి




దేవరకద్రలో నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి జిఎంఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 8 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో నామినేషన్ల జోరు కొనసాగింది. నామినేషన్లు సమర్పించేందుకు రెండు రోజులే గడువు ఉన్నందునా బుధవారం నామినేషన్లు పెద్ద ఎత్తున దాఖలు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 9మంది అభ్యర్థులు 15సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీకి సంబంధించి బీజేపీ నుంచి ఏపీ మిథున్‌రెడ్డి 2సెట్ల నామినేషన్ దాఖలు చేయగా, కాంగ్రెస్ నుంచి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అదవిధంగా బీఎస్పీ నుంచి స్వప్న రెండు సెట్లు దాఖలు చేయగా, స్వతంత్ర అభ్యర్థిగా ఎం శ్రీనివాసులు, రెండు సెట్లు , మల్కాపురం శ్రీనివాస్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. జడ్చర్ల నుంచి ఆర్‌సీపీఐ పార్టీ తరఫున వెల్జాల బసవయ్య, ఇమ్మడి ఆనందర్ బీఎంపీ నుంచి అదేవిధంగా కాంగ్రెస్ నుంచి అనిరుధ్‌రెడ్డి రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేసినట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్ మోహనరావుతెలిపారు.దేవరకద్ర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ఎన్ నటరాజు తెలిపారు.

## అలంపూర్‌లో 5 నామినేషన్లు దాఖలు

**ఇటిక్యాల, నవంబరు8 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం నుండి బుధవారం ఆయా పార్టీ అభ్యర్థుల నుండి 5 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు. అయిజ మండలం చిన్నతాండ్రపాడు గ్రామానిక చెందిన ఎస్ఎ సంపత్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ తరపున రెండు సెట్ల నామినేషన్ బీ ఫారంతో వేయడం జరిగిందని అలాగే ధర్మసమాజ్ పార్టీ తరపున మద్దూరు గ్రామానికి చెందిన లక్ష్మన్న ఒక నామనేషన్, నిజ పట్టణానికి చెందిన మాదన్న బిజెపి పార్టీ తరపున రెండవ సెట్ నామినేషన్ వేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. అంతేకాక పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నుంచి ఉదండాపురం గ్రామానికి చెందిన పి ప్రసంగి ఒక నామినేషన్ వేశారని నామినేషన్ పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి స్వీకరించడం జరిగిందని అలంపూర్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు.

